



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 325 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 4-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-


వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 3 (వన్‌నేషన్):** చంచల్‌గూడ-సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హైదరాబాద్ అభివృద్ధి, మెట్రో విస్తరణ, మౌలిక వసతులు, పేదల సంక్షేమంపై సీఎం పలు కీలక ప్రకటనలు చేశారు. గత ప్రభుత్వం కేవలం కొబ్బరికాయ కొట్టి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను పూర్తి చేసిందని తెలిపారు.

పాతబస్తీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను గతంలోనే చెప్పినట్లు ఇది ఓల్డ్ సిటీ కాదని.. 'ఒరిజినల్ సిటీ' అని అన్నారు. ఇక్కడి ప్రతి గల్లీ తనకు తెలుసని పేర్కొన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కోరిన అభివృద్ధి పనులను మంజూరు చేయాలని అధికారులను ఈ వేదికగా ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే అబ్దుల్లా బలాలా.. కళాశాల అభివృద్ధికి రూ.20 కోట్లు కోరగా.. రూ.25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ప్రభుత్వం నిధులు ఇస్తుందని, అయితే ఏడాదిన్నరలోపు అభివృద్ధి పనులు పూర్తి చేసే బాధ్యత ఎమ్మెల్యేదేనని స్పష్టం చేశారు. విద్య కోసం ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

ఆపరేషన్ సింధూర్ సమయంలో అసదుద్దీన్ ఓవైసీ దేశానికి మద్దతుగా నిలిచి దేశభక్తిని చాటుకున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయ సిద్ధాంతాలు వేర్వేరుగా ఉండొచ్చని.. దేశభక్తి విషయంలో మాత్రం అందరం ఒక్కటేనని పేర్కొన్నారు. కేబుల్ బ్రిడ్జిని చూడాలంటే ప్రస్తుతం దుర్గం చెరువుకు వెళ్లాల్సి వస్తోందని సీఎం అన్నారు. అందుకే

2లో




**- 30 ఏళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ వానలు**

**- - 52శాతం లోటు వర్షపాతం నమోదు**

**అమరావతి, సెప్టెంబర్ 3 (వన్‌నేషన్):** రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్నాయని, గడచిన 30 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా అతి తక్కువ వర్షపాతం నమోదైందని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్నమయ్య జిల్లాలో అతి తక్కువగా 76 శాతం, ప్రకాశం జిల్లాలో 70 శాతం మేర లోటు వర్షపాతం నమోదైందన్నారు. దేశంలో లోటు వర్షపాతం 14 శాతంగా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా సగటున 52 శాతం లోటు వర్షపాతం నమోదైందని, ఈ పరిస్థితుల్లో అన్ని శాఖలూ ఎల్‌నినోను సమర్థంగా ఎదుర్కోవడంపై దృష్టి సారించాలని కోరారు. తాగునీటికి ప్రథమ ప్రాధాన్యమిచ్చి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలపై చర్చ తర్వాత పలు అంశాలపై సీఎం మంత్రులతో మాట్లాడారు.

ఎల్‌నినోపై సుదీర్ఘ చర్చ జరిగింది. తాగునీటికి ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు తలెత్తకూడదని, భూగర్భ జలాల పరిస్థితిని అంచనా వేస్తూ అవసరమైన చోట్ల బోర్లు వేసైనా తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆ తర్వాతి ప్రాధాన్యం పశువులు, పశుగ్రాసానికి ఇవ్వాలని కోరారు. ఇప్పటికే వేసిన పంటలకు

3లో

## అదనపు డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన డి.ఎస్. జగన్‌కు ఘన సన్మానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 3 (వన్‌నేషన్):** తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖలో జాయింట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అదనపు డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన డి.ఎస్. జగన్‌ను గురువారం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో పలువురు సీనియర్ మీడియా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో మీడియా ప్రతినిధులు జగన్‌కు పదోన్నతిపై శుభాకాంక్షలు తెలియజేసి, నూతన బాధ్యతల్లో మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇప్పుడు తెలుగు దినపత్రిక సంపాదకులు కర్నాటి లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ ఇక్రముల్లా హుస్సైనీ, వన్ నేషన్ తెలుగు దినపత్రిక సంపాదకులు కె. యువరాజ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు డి.ఎస్. జగన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పమాల అందజేసి అభినందించారు. సన్మానానికి స్పందించిన డి.ఎస్. జగన్ మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతుగా సానుకూలంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు, మీడియా సంస్థలతో నిర్మాణాత్మకమైన, స్నేహపూర్వక సంబంధాలను కొనసాగిస్తానన్నారు. సమాచార, పౌర సంబంధాల శాఖపై జగన్‌కు ఉన్న విశేష అనుభవం, అవగాహన తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తుందని మీడియా ప్రతినిధులు విశ్వాసం వ్యక్తం చేశారు.




**హైదరాబాద్, సెప్టెంబర్ 3 (వన్‌నేషన్):** కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం చిట్టచివరకు క్రమశిక్షణకే ఓటు వేసింది. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సిఫారసులను ఆమోదిస్తూ కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై కఠిన నిర్ణయం తీసుకుంది. అధిష్ఠానం సూచన మేరకు రాష్ట్ర మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని గురువారం సాయంత్రం గవర్నర్‌కు సిఫారసు చేశారు. సీల్డ్ కవర్‌లో ఉంచిన సిఫారసు లేఖను సీఎంవో కార్యదర్శి శేషాద్రి స్వయంగా గవర్నర్ శుక్లాకు అందించారు. ఆయన వెంటనే ఆమోదం తెలిపారు. అలాగే ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షునిగా చిన్నారెడ్డి నియామకాన్ని కూడా ముఖ్యమంత్రి రద్దు చేశారు. ఆయన స్థానంలో జీహెచ్‌ఎంసీ మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని నియమించారు. అందుకు సంబంధించి ప్రభుత్వం గురువారమే ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తమ్మీద ఆగస్టు 18న కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో మొదలైన వివాదం మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్‌కు దారి తీసింది. కొండా సురేఖ బీసీ మహిళ కావడం.. మున్నూరు కాపు, పద్మశాలీ సామాజిక వర్గాలకు తాను ప్రతినిధినంటూ ఆమె ప్రస్తావిస్తూ ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం అన్ని జాగ్రత్తలు తీసుకుంది. ఒక బీసీ మహిళకు బదులుగా ముగ్గురు బీసీ మహిళలను కీలకమైన నామినేటెడ్ పోస్టుల్లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా నియమితులైన గద్వాల



# నాంపల్లి గూడ్స్ షెడ్ లోని శ్రీ హనుమాన్ దేవాలయ ట్రస్టు బోర్డు పాలకవర్గం





నాంపల్లి, సెప్టెంబర్ 3 (వన్‌నేషన్): ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అన్నీ రకాల సౌకర్యాలు కల్పించేందుకు శాయశక్తులా తమ వంతు కృషి చేస్తామని నాంపల్లి గూడ్స్ షెడ్ లోని శ్రీ హనుమాన్ దేవాలయ ట్రస్టు బోర్డు పాలకవర్గ సభ్యులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆలయానికి నూతనంగా నియమించిన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గా చల్లపల్లి శ్రీ రామచంద్రమూర్తి, సభ్యులుగా ప్రవీణ్ పిల్లే, పిల్లి గురుమూర్తి, కాటెపాగ అనిల్ బాబు, కందికంటి సంధ్యారాణిలు పదవీ బాధ్యత లు స్వీకరించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదే విధంగా సమాజంలో భక్తిభావం పెంపొందించే దుకు పలు కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామని వివ రించారు. తమను పాలకవర్గ సభ్యులుగా అవకాశం కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫిరోజ్ ఖాన్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వినోద్, సహాయ కమిషనర్ కృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్స్ పెక్టర్ సురేఖ నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

# హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సమాజం పట్ల బాధ్యతను చాటుకుని పలువురి ప్రశంసలు





బాలాపూర్, సెప్టెంబర్ 3 (వన్‌నేషన్): సమస్య వస్తే విధులకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రజల ఇబ్బందులను తన ఇబ్బందిగా భావించి ముందుకు వచ్చారు ఒక పోలీస్ అధికారి. వనస్థలిపురం ట్రాఫిక్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సమాజం పట్ల తనకున్న బాధ్యతను చాటుకుని పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. గురువారం బాలాపూర్ చౌరస్తాలో తీవ్ర ట్రాఫిక్ రద్దీ నెలకొంది. ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా, వాహనాలు నెమ్మదించి ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ విషయాన్ని గమనించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ వెంటనే స్పందించారు. కేవలం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడమే కాకుండా, స్వయంగా చేతిలోకి పార పట్టి మట్టితో ఆ గుంతలను పూడ్చే పని చేపట్టారు. రోడ్డుపై ఉన్న గుంతలను మట్టితో నింపి, వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా సమర్థవంతంగా చర్యలు తీసుకున్నారు. శ్రీనివాస్ చొరవతో బాలాపూర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య త్వరితగతిన సర్దుమనిగింది. "పోలీస్ అంటే కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాదు, ప్రజల ఇబ్బందులను తొలగించడంలోనూ ముందుంటారు" అని శ్రీనివాస్ మరొకసారి నిరూపించారంటూ స్థానికులు, వాహనదారులు ఆయనను ముక్తకంఠంతో కొనియాడారు.

# రక్తదానం..మహా ప్రాణదానం




హైదరాబాద్,సెప్టెంబర్ 04 (వన్ నేషన్): ఆర్.కె. పురం డివిజన్ అల్కాపురి సాయిబాబా దేవాలయం ప్రక్కన వివేకానంద బ్లడ్ సెంటర్ ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం అనేది అత్యంత గొప్ప మానవతా సేవ. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయాలు, తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరం అవుతుంది. అందుకే "రక్తదానం.. ప్రాణదానం" అనే నినాదానికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసే ప్రతి రక్తదాత నిజమైన ప్రాణదాత. రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించి, అర్హత కలిగిన యువతీ యువకులు రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని అవసరమైన వారి ప్రాణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు. రక్తదానం చేయండి... ప్రాణాలను కాపాడండి! మీ రక్తం... మరొకరి జీవితానికి ఆశాకిరణం!

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు





రావన్నపేట, సెప్టెంబర్ 03, భూతం శ్రీకాంత్ ( వన్ నేషన్ ): స్థానిక శోభనా ద్రిపురం ప్రాథమి కోన్నత పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అబ్బాయిలు శ్రీ కృష్ణుడి వేషధారణలో, అమ్మాయిలు గోపికల వేషధారణలో చూపరులను అలరించారు. గ్రామస్తులు, గృహిణులు, తల్లిదండ్రులు గోపికలతో కలిసి దాండియా నృత్యం లో పాల్గొని పాఠశాల విద్యార్థులతో సరదాగా గడిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలు మన పిల్లలకు నేర్పించినప్పుడే అవి మనుగడలో ఉంటాయి. మన దేశ సంస్కృతి చాలా సంపన్నమైనది. దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఉపాధ్యాయురాలు పెరుమాండ్ల కళావతి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 52వ జూనియర్ జాతీయ జల క్రీడల ఛాంపియన్‌షిప్ పోటీలకు

# తెలంగాణ వాటర్ పోలో జట్టు

**- వాటర్ పోలో ప్లేయర్స్ టీమ్ కి యూనిఫామ్ కిట్ అందించిన 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ - వాటర్ పోలో కెప్టెన్‌గా లింగమనేని అనిరుధ్ ఎంపిక - సెప్టెంబర్ 7 నుండి 12 వరకు ఇండోర్‌లోని పిప్లియహానా స్క్వేర్, సెక్టర్-ఎఫ్ రింగ్ రోడ్ అంతర్జాతీయ స్విమ్మింగ్ పూల్‌లో పోటీలు**



హైదరాబాద్, సెప్టెంబర్ 3 (వన్‌నేషన్): 52వ జూనియర్ జాతీయ జల క్రీడల ఛాంపియన్‌షిప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర వాటర్ పోలో జట్టు పాల్గొననుంది. వాటర్ పోలో ప్లేయర్స్ టీమ్ కి 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ కిట్లు పంపిణీ చేసింది. తెలంగాణ రాష్ట్ర వాటర్ పోలో జట్టుకు, మేనేజర్ అండ్ కోచ్ లకు గురువారం గచ్చిబౌలి ఆక్వాటిక్ స్టేడియంలో టీషీర్ట్స్ , వాటర్ పోలో కిట్ అందించారు. ఈ ఈవెంట్ కిట్ని 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ స్పాన్సర్ చేసింది. తెలంగాణ రాష్ట్ర జూనియర్స్ వాటర్ పోలో జట్టు జూనియర్స్ నేషనల్స్ బాయ్స్ పోటీలకు సిద్ధమైంది. తెలంగాణ వాటర్ పోలో టీం 52వ జూనియర్ జాతీయ జల క్రీడల ఛాంపియన్‌షిప్ (వాటర్ పోలో) లో పాల్గొంటారు. సెప్టెంబర్ 7 నుండి సెప్టెంబర్ 12 వరకు ఇండోర్‌లోని పిప్లియహానా స్క్వేర్, సెక్టర్-ఎఫ్ రింగ్ రోడ్‌లో ఉన్న ఐ డి ఏ అంతర్జాతీయ స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహిస్తున్నారు. లింగమనేని అనిరుధ్ వాటర్ పోలో కెప్టెన్‌గా నియమితు లయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జూనియర్స్ వాటర్ పోలో టీమ్ , స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి . చంద్ర శేఖర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి జి . ఉమేష్, కోశాధికారి టి . కృష్ణమూర్తి, 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ ఎండీ ఎల్. ఎం శంకర్ , టీం మేనేజర్ టి కిరణ్ కుమార్ , వాటర్ పోలో కోచ్ సయెద్ ముఖ్తర్ అహ్మద్ , తాలా బాబు పాల్గొన్నారు. జూనియర్ నేషనల్స్ వాటర్ పోలో జట్టు ఎంపిక ట్రయల్స్ ను గచ్చిబౌలి స్టేడియం లోని స్విమ్మింగ్ పూల్‌లో జరిగిన 11వ తెలంగాణ జూనియర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ వాటర్ పోలో ఛాంపియన్ షిప్ లో నిర్వహించారు. ఈపోటీల్లో జట్టు విజయం సాధించాలని స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి . చంద్ర శేఖర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి జి . ఉమేష్, కోశాధికారి టి . కృష్ణమూర్తి కోరారు. జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు ప్రతిభ కనపరచి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

# బోడుప్పల్‌లో ఘనంగా కాంగ్రెస్ ప్రజా పాలన 1000 రోజుల విజయోత్సవాలు



మేడ్చల్ /బోడుప్పల్ / సెప్టెంబర్ 03/ వన్ నేషన్: తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, బోడుప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం నుంచి



బోడుప్పల్ చౌరస్తా వరకు సుమారు 500 బైక్‌లతో కాంగ్రెస్ శ్రేణులు భారీ విజయోత్సవ ర్యాలీ చేపట్టాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైక్‌లపై ఉత్సాహంగా పాల్గొనడంతో ఆ ప్రాంతమంతా కోలా హలంగా మారింది.ర్యాలీ అనంతరం బోడుప్పల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 50 అడుగుల భారీ కటౌట్ కు నాయకులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించా రు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రజా పాలన 1000 రోజుల విజయాన్ని కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి సంబరా లు జరుపుకున్నారు.

మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఆయన తో పాటు బోడుప్ప ల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్ప ల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పి. నర్సింహా రెడ్డి, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి, మేడిపల్లి డివిజన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి , పీర్జాదిగూడ డివిజన్ అధ్య క్షులు బండి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ--ఎస్టీ విభాగాల నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ విజయోత్సవ వేడుకలను దిగ్విజయవంతం చేశారు.

# ధమ్కీ ఇచ్చి భయపెట్టలేరు: సీఎం రేవంత్

(1వ పేజీ తరువాయి)

మీరాలం చెరువులో సుమారు 3 కిలోమీటర్ల మేర కేబుల్ బ్రిడ్జిని నిర్మించనున్నట్లు తెలిపారు. అలాగే వచ్చే ఎన్నికల్లోగా గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో రైలు సేవలను పూర్తి చేస్తామని ప్రకటించారు. వచ్చే ఎన్నికల సమయంలో మెట్రోలో ప్రయాణిస్తూ ప్రజలను ఓట్లు అడుగుతామని వ్యాఖ్యానించారు.

హైదరాబాద్ నగరంలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మించబోతున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. హిందువులు, ముస్లింలు కలిసి ముందుకు సాగితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డంకులు సృష్టిస్తున్నారని సీఎం ఆరోపించారు. మూసీని అభివృద్ధి చేసి నగరంలో నైట్ ఎకానమీని ప్రోత్సహిస్తామని తెలిపారు. పేద ముస్లింలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నాగోల్ నుంచి ఎల్బీనగర్, వనస్థలిపురం, రాజేంద్రనగర్, శంషాబాద్ వరకు మెట్రోను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని తమ ప్రభుత్వం భావిస్తోందని సీఎం అన్నారు. అయితే బీజేపీ, బీఆర్ఎస్ అడుగడుగునా అడ్డుపడుతున్నాయని విమర్శించారు. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని తెలిపారు.

# రాక్ టౌన్ కాలనీ 22/ఎ, యు ఎల్ సి సమస్యలు పరిష్కరించాలి

**ఎంపీ ఈటల రాజేందర్‌కు రాక్ టౌన్ అసోసియేషన్ వినతి**



నాగోల్, సెప్టెంబర్ 3: (వన్ నేషన్) : రాక్ టౌన్ కాలనీకి సంబంధించిన 22/ఎ నిషేధిత జాబితా, యు ఎల్ సి సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని కోరుతూ రాక్ టౌన్ కాలనీ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ను కలిసి సమస్యలను వివరించారు. రాక్ టౌన్ కాలనీలోని సర్వే నంబర్లు 12, 16లో 39,067 గజాల భూమి 22/ఎ నిషేధిత జాబితాలో ఉన్నట్లు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదైందని తెలిపారు. అయితే కాలనీ 22/ఎ పరిధిలోకి రాదని పేర్కొంటూ నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించాలని కోరుతూ సరూర్‌నగర్ ఎమ్మార్వో, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఇప్పటికే రెండుసార్లు లేఖలు సమర్పించినట్లు వివరించారు. అదేవిధంగా, రాక్ టౌన్ కాలనీకి యు ఎల్ సి విషయంలో హైకోర్టు నుంచి క్లియర్ ఆర్డర్ ఉన్నప్పటికీ, ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఆ వివరాలు తొలగించకపోవడంతో రిజిస్ట్రేషన్లు, అనుమతుల సమయంలో అధికారులు ఇబ్బందులు కల్పిస్తున్నారని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. 22/ఎ, యు ఎల్ సి సమస్యలను పూర్తిగా పరిష్కరించి, రాక్ టౌన్ కాలనీని సమస్యల నుంచి క్లియర్ చేసేందుకు ప్రభుత్వ స్థాయిలో సహకారం అందించాలని ఎంపీ ఈటల రాజేందర్‌ను ఎర్ర వినోద్ రెడ్డి కోరారు.

# సురేఖ బర్తరఫ్

(1వ పేజీ తరువాయి)

విజయలక్ష్మి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళ. గద్వాల విజయలక్ష్మి మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా ఉన్నారు. ఆమెను ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా నియమించడంతో ఖాళీ అయిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ పదవిలో గౌడ సామాజిక వర్గానికి చెందిన నేరెళ్ల శారదను సీఎం రేవంత్‌రెడ్డి నియమించారు. నిజానికి విజయలక్ష్మికి ముందు శారద మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఆమె పదవీకాలం ముగియడంతో విజయలక్ష్మికి అవకాశం ఇచ్చారు. ఇప్పుడు విజయలక్ష్మికి వేరే పదవి దక్కడంతో తిరిగి శారదను నియమించారు. అలాగే వరంగల్ నగరానికి సంబంధించి కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీకి చైర్ పర్సన్‌గా మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని రెండేళ్ల పదవీ కాలానికి నియమించారు. గుండు సుధారాణి పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన మహిళ. మొత్తమ్మీద కొండా సురేఖ.. భర్త సామాజిక వర్గమైన మున్నూరు కాపు, సురేఖ జన్మించిన పద్మశాలీ సామాజిక వర్గాలను క్లెయిమ్ చేసుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం బీసీ మహిళలు గద్వాల విజయలక్ష్మి, గుండు సుధారాణి, నేరెళ్ల శారదలను కీలకమైన నామినేటెడ్ పోస్టుల్లో నియమించి నష్టాన్ని నివారించే ప్రయత్నం చేసింది.



కృష్ణ వేషధారణలో ఉన్న నా మనవడు



శ్రీకృష్ణ వేషధారణలో ఉన్న రీది బోయిన్‌పల్లి



పేరు: కొనకళ్ళ పూర్విక ఐరా,
గాజులరామారం, కూకట్‌పల్లి, హైదరాబాద్
తల్లిదండ్రులు: కె. ప్రేమ్‌సాయి, అనుప్రియ



హైదరాబాద్, సెప్టెంబర్ 3 (వన్‌నేషన్): హైదరాబాద్ కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వేడుకల్లో పాల్గొని ఒకరికొకరు జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పిల్లల కోలాహలం, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కార్యక్రమంలో కరెస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ స్వర్ణలత, టీచర్స్, తదితర్లు పాల్గొన్నారు.

# గణేష్ సమన్వయ సమావేశం..

## - భద్రత, నిబంధనలపై నిర్వా హకులకు పోలీస్ ల దిశా నిర్దేశం



మేడ్చల్ /మేడిపల్లి/సెప్టెంబర్ 03/వన్ నేషన్ : రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ ఆర్ కన్వెన్షన్ హాల్‌లో గురువా రం సాయంత్రం 4:00 గంట లకు గణేష్ ఉత్సవ సమన్వ య సమావేశం నిర్వహించా రు. ఉప్పల్ అదనపు డీసీపీ వెంకటరమణ, మేడిపల్లి ఏసీపీ బిట్టు మోహన్ కుమార్ ముఖ్య అతిథులు గా హాజరైన ఈ సమావేశం లో ట్రాఫిక్, రెవెన్యూ, మున్సిపల్, ఫైర్ (అగ్ని మాపక), విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకు లు ఈ సమావేశానికి హాజర య్యారు. ఈ సందర్భంగా ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రశాంత వాతా వరణంలో నిర్వహించు కోవాలని, ప్రభుత్వ నిబంధ నలను, భద్రతా ప్రమాతల ను కచ్చితంగా పాటించాల ని నిర్వాహకులకు అధికారు లు సూచించారు. ఉత్సవాల నిర్వహణలో ఏవైనా సమ స్యలు లేదా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించా లని కోరారు. సమావేశం అనంతరం అగ్నిమాపక సిబ్బంది (ఫైర్ సిబ్బంది) ఆధ్వర్యంలో అగ్నిప్రమాదా లు జరగకుండా తీసుకోవా ల్సిన జాగ్రత్తల పై, ఒకవేళ ప్రమాదం జరిగితే వాటిని ఎలా ఆర్పాలో ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) ద్వారా నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశం లో మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొ న్నారు.

# ఆర్యవైశ్య భవనంలో -SIR ప్రక్రియ కార్యక్రమంపై సమీక్ష



యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూర్ (వన్ నేషన్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సంబంధించిన sir ప్రక్రియలో ఓట్ల సమాచారంపై సమీక్షను నిర్వహించిన TPCC ఉపాధ్యక్షులు,SIR తుంగతుర్తి ఇంచార్జి శ్రీ



కొండేటి మల్లయ్య .ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎలకు తగు సూచనలు చేస్తూ, భారత ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత విలువైన ఆయుధమని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కోల్పోకుండా సమీక్షలను నిర్వహించి,తప్పులను సరిచేయాలని పిలుపునిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గానికి సంబంధించి సుమారు 48 వేల ఓటర్లకు తమ ఓటరు వివరాలు సరిగా లేవని నోటీసులు వచ్చినవని,ఈ నోటీసులు అందిన వారికి దీటూ లు దగ్గరుండి ఎలక్షన్ కమిషన్ సూచించిన తొమ్మిది ధ్రువపత్రాలలో ఏదో ఒకటి జత చేపించి,సదరు దీటూలకు అందించుటకు కాంగ్రెస్ పార్టీ పక్షాన సదరు ఓటర్లకు సమయం కేటాయించాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి కోఆర్డినేటర్ నరసింహా రెడ్డి ,మోత్కూరు అడ్డగూడూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, లింగాల నర్సిరెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య , మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ శ్రీ మతి నూనెముంతల విమల వెంకటేశ్వర్లు ,మండల మరియు పట్టణ మహిళా అధ్యక్షురాలు ముద్దంజయశ్రీ, అన్నెపు పద్మ, కౌన్సిలర్లు, సర్పంచులు,మోత్కూర్ అడ్డగూడూర్ మండల BLAలు తదితరులుపాల్గొన్నారు.

# ఎల్‌నినో తీవ్రం!..

(1వ పేజీ తరువాయి)

నీటి కొరత లేకుండా చూడాలని, ఎల్‌నినో కారణంగా ఒక్క ఎకరా కూడా ఎండడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో జీఎస్‌డీపీ తగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్‌నినో పరిస్థితులను ఎప్పటికప్పుడు కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. తాను ఈ రోజే కేంద్రానికి లేఖ రాస్తానని చెప్పారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీలను, సాగునీటి వినియోగదారుల సంఘాలను భాగస్వాములను చేయాలని సూచించారు.

## గొడ్డలి పార్టీ ప్రచారంపై జాగ్రత్త

ఓవైపు రాష్ట్రంలో పరిస్థితులు తీవ్ర వర్షాభావంతో కరువు ఛాయలను తలపిస్తుంటే.. గొడ్డలి పార్టీ మాత్రం దీనిని కూడా రాజకీయం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రాజెక్టుల్లో నీళ్లున్నా పంటలకు ఇవ్వడం లేదని తప్పుడు ప్రచారం చేస్తోందని.. దీనిని గట్టిగా తిప్పికొట్టాలని మంత్రులను ఆదేశించారు. 'తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు గొడ్డలి పార్టీ ప్రయత్నిస్తోంది. మనం సమర్థంగా ప్రజలకు, రైతులకు చెప్పి వారిని చైతన్యవంతులను చేయాలి. అవసరమైతే వారితో గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలి' అని కోరారు. వెలిగొండ ప్రారంభోత్సవం, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలను గొడ్డలి పార్టీ తన ఘనతగా తప్పుడు ప్రచారం చేసుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం చేసే ప్రతి మంచినీ ప్రజలకు వివరించాలని కోరారు. మంత్రులు మరింతగా క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలన్నారు. తమిళనాడులో విజయ్ పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారనేది గమనించాలని సూచించారు.

ఎల్‌నినో సాకుతో నిత్యావసర ధరలు పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతాయని, నిత్యం పర్యవేక్షిస్తూ ధరలను కట్టడి చేయాలని సీఎం మంత్రులను కోరారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ ఈ బాధ్యత చేపట్టాలని సూచించారు. జిల్లాల్లో జటిలమైన సమస్యల పరిష్కారంపై ఇన్‌చార్జి మంత్రులు దృష్టిపెట్టాలని చెప్పారు. తేలని సమస్యలను ఇన్‌చార్జి మంత్రి.. సంబంధిత శాఖ మంత్రి వద్దకు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో ప్రజల అధీనంలో ఉన్న సుమారు 6వేల ఎకరాలకు పట్టాలు లేవని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వారు పోరాడుతూనే ఉన్నారని.. దీనికి 2 నెలల్లో పరిష్కారం చూపాలని ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇలాంటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు.

### హైదరాబాద్‌లోని కొల్లూరులో 3000 కోట్ల హౌసింగ్ ప్రాజెక్ట్ త్రిభుజ ఆవిష్కరణకు

# చేతులు కలిపిన జువారీ ఇన్‌ఫ్రావరల్డ్ మరియు గంగోత్రి ఇన్‌ఫ్రాడ్జ్





హైదరాబాద్, సెప్టెంబర్ 3 (వన్‌నేషన్): ఆరు దశాబ్దాలకు పైగా దేశ నిర్మాణంలో జువారీ ఇన్‌ఫ్రావరల్డ్ అనుభవం, హైదరాబాద్‌లో రెండు దశాబ్దాల గంగోత్రి నైపుణ్యంతో చేతులు కలిపి, కాంతి, గాలి, గోప్యత అనే మూడు సూత్రాల ఆధారంగా ఆస్ట్రేలియాకు చెందిన లావా డిజైన్ చేసిన తొమ్మిది టవర్ల విలాసవంతమైన కమ్యూనిటీని ఆవిష్కరించాయి. హైదరాబాద్, గంగోత్రి ఇన్‌ఫ్రా ఎడ్జ్ ప్రైవేట్ లిమిటెడ్, జువారీ ఇన్‌ఫ్రావరల్డ్ ఇండియా లిమిటెడ్‌తో భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన జువారీ గంగోత్రి త్రిభుజను ఈ రోజు హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభించారు. నగరంలోని ప్రీమియం నివాస మార్కెట్‌లో ఈ రెండు కంపెనీల పెరుగుతున్న ఉనికిలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. అలాగే కొల్లూరు – హైదరాబాద్ పశ్చిమ వృద్ధి కారిడార్ దీర్ఘకాలిక సామర్థ్యంపై వాటికి ఉన్న విశ్వాసాన్ని ఇది చాటిచెప్పింది.

కొల్లూరు నగరంలో అత్యంత ఆదరణ పొందిన మధ్యస్థ–నుండి–ప్రీమియం నివాస ప్రాంతాలలో ఒకటిగా ఆవిర్భవిం చింది. పాఠశాలలు, ఆసుపత్రులు, గేటెడ్ కమ్యూనిటీలు వేగంగా విస్తరిస్తున్న ఈ ప్రాంతంలో ప్రధాన పశ్చిమ శివారు ప్రాంతాల కంటే చాలా తక్కువ ధరలో, విశాలమైన, మెరుగైన ప్రణాళికతో కూడిన గృహాలను కోరుకునే గచ్చిబౌలి, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లలో పనిచేస్తున్న ఐటీ నిపుణులను ఇది ఆకర్షిస్తోంది. త్రిభుజ సరిగ్గా ఆ అవకాశాన్ని అందిపుచ్చుకునేలా రూపొందించబడింది: ఇది విశాలమైన స్థలాలు, ఎక్కువ ఎత్తు, ఉన్నత సౌక ర్యాలతో కూడిన ఒక ప్రీమియం ప్రోడక్ట్. ఇది ఉన్నత స్థాయి జీతభత్యాలు పొందే నిపుణులు, మధ్య–శ్రేణి వ్యాపార యజమానులకు అందుబాటులో ఉంటుంది.

నైట్ ఫ్రాంక్ ఇండియా ప్రకారం, భారతదేశంలోని అగ్రశ్రేణి మార్కెట్లలో డిమాండ్ తగ్గినప్పటికీ, 2025లో ఈ నగరం లో 38,000కు పైగా నివాస గృహాల అమ్మకాలు నమోదయ్యాయి. ఇది సుమారు 4 శాతం వృద్ధిని సూచిస్తుంది. ప్రస్తుతం, మొత్తం అమ్మకాలలో సగానికి పైగా 1 కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఇళ్లే ఉన్నాయి. ఈ ప్రీమియమీ కరణకు కొల్లూరు కేంద్రంగా నిలుస్తోంది. ప్రధాన పశ్చిమ శివారు ప్రాంతాల కంటే తక్కువ ధరకే ప్రీమియం చిరు నామాను కోరుకునే కొనుగోలుదారులను ఇది ఆకర్షిస్తోంది.

9.16 ఎకరాలలో విస్తరించి ఉన్న త్రిభుజ, తొమ్మిది టవర్లతో కూడిన ఒక ప్రాజెక్ట్. ఇది 1,730 విశాలమైన 3 మరి యు 4 BHK నివాసాలను అందిస్తోంది. దీని అంచనా విక్రయ విలువ సుమారు 3,000 కోట్లు. ఈ సందర్భంగా, రెండు కంపెనీల నాయకత్వం, ఆహ్వానిత అతిథులు హాజరైన ఒక కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, బ్రోషర్‌ను ఆవిష్కరించారు.

"సుస్థిరంగా నిలిచే సంస్థలను నిర్మించడాన్ని, మేము ప్రవేశించే ప్రాంతాల అభివృద్ధికి దోహదపడటాన్ని మా గ్రూప్ ఎల్లప్పుడూ విశ్వసిస్తుంది. భారతదేశంలోని అత్యంత ఆశాజనకమైన నగరాలలో హైదరాబాద్ ఒకటి. జువారీ గంగోత్రి త్రిభుజతో ఇక్కడ మా ప్రవేశం ఆ దృఢ విశ్వాసాన్నే ప్రతిబింబిస్తుంది. నాణ్యత పట్ల, దీర్ఘకాలిక ప్రణాళికల పట్ల మా నిబద్ధతను పంచుకునే భాగస్వామిని గంగోత్రిలో మేం కనుగొన్నాం. గంగోత్రి ఇన్‌ఫ్రా ఎడ్జ్ ప్రైవేట్ లిమిటెడ్, 2006 నుండి హైదరాబాద్‌లో అభివృద్ధి చేస్తూ, దాదాపు రెండు దశాబ్దాల నిర్మాణ అనుభ వాన్ని అందిస్తోంది. రెండూ కలిసి, ఒకే ప్రాజెక్ట్ వెనుక రెండు సుప్రసిద్ధ డెవలపర్ల ప్రమాణాలను, నిశిత పరిశీలనను జతచేస్తూ, ఒక ఉమ్మడి దార్శనికతతో త్రిభుజకు రూపాన్నిచ్చారు.

"హైదరాబాద్ భారతదేశంలోని అత్యంత చైతన్యవంతమైన నివాస మార్కెట్లలో ఒకటి. దీని పశ్చిమ వృద్ధి కథలో కొల్లూరు కేంద్ర స్థానంలో ఉంది. ప్రారంభోత్సవ రోజుకు లభించిన స్పందన, ఈ మైక్రో–మార్కెట్‌పైనా, ఆలోచనాత్మ కమైన డిజైన్, వెలుతురు, స్థలం చుట్టూ నిర్మించబడిన ఈ ప్రాజెక్ట్‌పైనా కొనుగోలుదారులకు ఉన్న విశ్వాసాన్ని మరోసారి ధృవీకరిస్తోంది. రోజువారీ విలాసాన్ని దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చడమే త్రిభుజతో మా లక్ష్యం. గంగోత్రితో భాగస్వామ్యం మా గ్రూప్ దేశ నిర్మాణ వారసత్వాన్ని, నిజమైన స్థానిక నైపుణ్యంతో మేళవించి, పశ్చిమ హైదరాబాద్ గర్వపడగల ఒక కమ్యూనిటీని అందించడానికి మాకు వీలు కల్పిస్తుంది" అని జువారీ ఇన్‌ఫ్రావరల్డ్ ఇండియా లిమిటెడ్ హోల్–టైమ్ డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ అలోక్ బెనర్జీ అన్నారు.

త్రిభుజ ప్రాజెక్ట్ కాంతి, గాలి, గోప్యత అనే మూడు సూత్రాల ఆధారంగా నిర్మించబడింది. ఈ డిజైన్‌ను ఆస్ట్రేలియాకు చెందిన లావా (లాబొరేటరీ ఫర్ విజనరీ ఆర్కిటెక్చర్) సంస్థ అల్గారిథమిక్ టవర్ ప్లేస్‌మెంట్ పద్ధతిని ఉపయోగించి రూపొందించింది. థర్మల్ కంఫర్ట్, వేడి నిరోధకత, క్రాస్–వెంటిలేషన్ ఉండేలా రూపొందించబడింది. తద్వారా గాలి, సూర్యకాంతి విశ్లేషణను నేరుగా తన నిర్మాణంలో పొందుపరిచిన హైదరాబాద్‌లోని అతికొద్ది ప్రాజెక్టులలో ఇది ఒక టిగా నిలిచింది. ఈ తొమ్మిది టవర్లు G+37 అంతస్తుల ఎత్తులో ఉంటాయి. వీటిలో 78 శాతం గృహాలు మూలల్లో ఉండేలా ప్రణాళిక చేయబడ్డాయి, దీనివల్ల అనేక వైపుల నుండి కాంతి, వెంటిలేషన్ లభిస్తాయి. ఇక్కడి గృహాలు 3.15 మీటర్ల ఫ్లోర్–టు–ఫ్లోర్ ఎత్తును, సుమారుగా 1,679 నుండి 3,126 చదరపు అడుగుల వరకు విశాలమైన ఫ్లోర్ ప్లేట్లను కలిగి ఉంటాయి. 100 శాతం వాస్తుకు అనుగుణంగా ఉంటాయి. మాస్టర్‌ప్లాన్ ప్రకారం, సైట్‌లోని 72 శాతం భాగాన్ని బహిరంగ ప్రదేశాలకు కేటాయించారు. ఈ ప్రాజెక్ట్ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ద్వారా సిల్వర్ రేటింగ్‌కు ముందస్తు ధ్రువీకరణ పొందింది. దీనికి లావా ఆర్కిటెక్ట్‌గా, డేవిడ్ ఆడమ్సన్ (యూకే) ప్రాజెక్ట్ మేనేజ్ మెంట్ కన్సల్టెంట్‌గా, జేఎల్ఎల్ వ్యయ నిర్వహణ, నాణ్యత హామీ భాగస్వామిగా వ్యవహరించాయి.

"గంగోత్రి 2006 నుండి హైదరాబాద్‌లో నిర్మాణ రంగంలో కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఈ భాగస్వామ్యం మాకు ఒక కీలక ఘట్టం. జువారీ ఇన్‌ఫ్రావరల్డ్ వారి స్థాయిని, ప్రమాణాలను, ఈ మార్కెట్‌పై మాకున్న అవగాహనను కలపడం వల్ల, నేటి గృహ కొనుగోలుదారులు నిజంగా విలువ ఇచ్చే అంశాలైన విశాలమైన, మంచి గాలి, వెలు తురు బాగా వచ్చే ఇళ్లు, అధిక సంఖ్యలో కార్నర్ నివాసాలు, నగరం మొత్తం అందుబాటులో ఉండే ప్రదేశం వంటి వాటిని దృష్టిలో ఉంచుకుని త్రిభుజను డిజైన్ చేయడానికి మాకు వీలు కలిగింది. ప్రారంభోత్సవానికి లభించిన బలమైన స్పందన, కొల్లూరు కొనుగోలుదారులు సరిగ్గా ఇలాంటిదే కోరుకుంటున్నారని మాకు తెలియజేస్తోంది" అని గంగోత్రి ఇన్‌ఫ్రాఎడ్జ్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. మధురం రెడ్డి అన్నారు.

# పీర్జాదిగూడలో బీఆర్ఎస్ నిరసన

**- ప్రజల పట్టా భూములను 22-Aలో చేర్చడంపై ఆగ్రహం**



మేడ్చల్/మేడిపల్లి /సెప్టెంబర్ 03/వన్ నేషన్ : ప్రజల కష్టార్జితంతో కొనుగో లు చేసిన పట్టా భూములు, ప్రైవేట్ ప్లాట్లను 22-A (రిజిస్ట్రేషన్ నిషేధిత) జాబితాలో చేర్చ డంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ ఎస్ పార్టీ తీవ్రస్థా యిలో మండిపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్త యిన సందర్భంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా, పీర్జాదిగూడలోని మేడి పల్లి ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యం లో భారీ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్కు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల భూములను 22–A జాబితా లో చేర్చి వారి ఆస్తి హక్కుల ను హరించే అధికారం ప్రభు త్వానికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన డబ్బుతో భూములు కొను గోలు చేసిన రైతులు, మధ్య తరగతి కుటుంబాలు ఇప్పు డు రిజిస్ట్రేషన్లు, భూలావా దేవీలు, బ్యాంకు రుణాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజల అభ్యంతరాలను, భూ యజమానుల పత్రాల ను పరిశీలించకుండా అర్హత లేని భూములను 22–Aజాబితాలో చేర్చడం ప్రభు త్వ నిర్లక్ష్యానికి నిదర్శనమ ని విమర్శించారు. ప్రజల భూములను కాపాడాల్సిన ప్రభుత్వం, వాటినే వివాదా స్పదంగా మార్చడం దుర్మార్గ మైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజల ఆస్తులపై కూడా అనాలోచి త నిర్ణయాలు తీసుకుంటోం దని ఆరోపించారు. 22–A జాబితా పేరుతో ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, వారి హక్కులను నిలిపివేయడం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.

అర్హతలేని భూములను తక్షణమే 22–A జాబితా నుంచి తొలగించి, భూ యజమానులకు స్పష్టమైన హక్కులు కల్పించాలని జక్కు వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల భూములు, ఆస్తుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడు తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏదవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరి శంకర్ రెడ్డి, కొల్తూరి మహే ష్, లేతాకుల మాధవి, రఘుపతి రెడ్డి, మధుసూద న్ రెడ్డి, కొడే పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, సీనియర్ నాయకులు ఆకుల మధుకర్, యూబీపీ అధ్యక్షుడు ఆకుల సత్యనా రాయణ, రమేష్, సతీష్ రెడ్డి, మురళి, రాజేష్ రెడ్డి, నరసింహా రెడ్డి, కోటగిరి శ్రీకాంత్, జగన్ రెడ్డి, శశిధర్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, అశోక్, సతీష్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ రెడ్డి, అక్షిత్, వెంకట్, అమర్ పటేల్‌తో పాటు డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆధ్వర్యంలో 'ప్రాజెక్ట్ అన్నపూర్ణ'

**200 మంది నిరుపేద కుటుంబాలకు నెలవారీ నిత్యావసర సరుకుల పంపిణీ**





హైదరాబాద్, సెప్టెంబర్ 3 (వన్ నేషన్): ఆర్థికంగా వెనుకబడిన, అవసరాల్లో ఉన్న కుటుంబాలకు నిరంతర సహాయం అందించాలనే లక్ష్యంతో అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రాజెక్ట్ అన్నపూర్ణ' కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అబిడ్స్‌లోని రాఘవ రత్న టవర్స్‌లో ఉన్న అగర్వాల్ సమాజ్ భవన్‌లో 200 మంది నిరుపేద కుటుంబాలకు నెలవారీ రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లలో నిత్యావసర ఆహార ధాన్యాలు, గృహ వినియోగ వస్తువులు ఉన్నాయి.

ఈ కార్యక్రమానికి అగర్వాల్ శిక్షా సమితి అధ్యక్షులు శ్రీ ప్రమోద్ కుమార్ కేడియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక్కసారి చేసే సహాయం కంటే ప్రతి నెలా క్రమం తప్పకుండా అందించే సహాయం ద్వారా సేవా కార్యక్రమాలకు మరింత నిరంతరత్వం, గౌరవం లభిస్తుందని అన్నారు. అవసరాల్లో ఉన్న కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే ఇటువంటి కార్యక్రమాలకు సమాజంలోని సభ్యులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రాజెక్ట్ అన్నపూర్ణ కార్యక్రమానికి అగర్వాల్ సమాజానికి చెందిన పలువురు దాతలు, సభ్యులు సహకరిస్తున్నారు. వారిలో శ్రీ బాలాజీ జువెల్లర్స్ & ఎక్స్‌పోర్ట్స్‌కు చెందిన శ్రీ గోపాల్ అగర్వాల్, దీపక్ స్టీల్స్‌కు చెందిన శ్రీమతి విద్యా గోయల్, శ్రీమతి సీతా అగర్వాల్, మంగత్ రాయ్ పియర్స్ & జువెల్స్‌కు చెందిన శ్రీమతి వంశికా గుప్తా, శ్రీ మధుసూదన్ గోయల్, శ్రీ శివకుమార్ దాల్మియా, శ్రీమతి శోభా గుప్తా తదితరులు ఉన్నారు.

అగర్వాల్ సమాజ్ తెలంగాణకు చెందిన సీనియర్ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు శ్రీ అనిరుధ్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నరేంద్ర కుమార్ గోయల్, ఉపాధ్యక్షులు శ్రీ ఎం. హేమచంద్ ప్రసాద్ అగర్వాల్, గౌరవ కార్యదర్శి డా. సీమా జైన్, సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రతీక్ కుమార్ సర్రాఫ్, కోశాధికారి శ్రీ రాజగోపాల్ అగర్వాల్, ప్రాజెక్ట్ చైర్మన్ శ్రీ సురేష్ కుమార్ అగర్వాల్ తదితరులు కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా ఎంపిక చేసిన నిరుపేద కుటుంబాలకు వారి నెలవారీ నిత్యావసరాల కోసం క్రమం తప్పకుండా సహాయం అందించనున్నారు. అవసరాల్లో ఉన్న కుటుంబాలకు నిరంతరంగా, గౌరవప్రదంగా సహాయం అందించడంతో పాటు, సమాజంలోని మరింత మంది సభ్యులను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. రానున్న రోజుల్లో ప్రాజెక్ట్ అన్నపూర్ణను మరింత విస్తరించి, మరింత మంది అర్హులైన నిరుపేద కుటుంబాలకు సహాయం అందిస్తామని అగర్వాల్ సమాజ్ తెలంగాణ ప్రతినిధులు తెలిపారు. సామాజిక సంక్షేమం కోసం సహకరించేందుకు ముందుకు వచ్చే వ్యక్తులు, సంస్థలు 'ప్రాజెక్ట్ అన్నపూర్ణ'తో భాగస్వాములు కావాలని, ఈ నిరంతర సేవా కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడానికి తమ వంతు సహకారం అందించాలని అగర్వాల్ సమాజ్ తెలంగాణ విజ్ఞప్తి చేసింది.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# మేడిపల్లిలో ఘనంగా కాంగ్రెస్ విజయోత్సవ బైక్ ర్యాలీ..

**-సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటా నికి క్షీరాభిషేకం...**



**మేడ్చల్/మేడిపల్లి/సెప్టెంబర్ 03/వన్ నేషన్ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పరిపాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి లో ఘనంగా విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో సాయిప్రియ కాలనీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం మీదుగా ఉప్పల్ డిపో వరకు ఈ బైక్ ర్యాలీ కొనసాగింది.అనంతరం ఉప్పల్ డిపో వద్ద ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 50 అడుగుల భారీ చిత్రపటాని కి బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడు తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గడచిన 1000 రోజుల్లో కాంగ్రెస్ పాలన అద్భుతంగా సాగుతోందన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో ఏర్పడిన అప్పుల ఊబి నుండి రాష్ట్రాన్ని బయటకు తెస్తూ అభివృద్ధి బాట పట్టించామని తెలిపారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డుల పంపిణీ, కొత్త పింఛన్ల వంటి అనేక సంక్షే మ ఫలాలను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు చేస్తున్న నిరసన ధర్నాలు హాస్యాస్ప దమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు వారికి లేదని మండిపడ్డారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలకు రికార్డింగ్ డాన్సులు వేసి చూపించడం తప్ప, మేడ్చల్ నియోజకవ ర్గానికి బీఆర్ఎ స్ నేత మల్లారెడ్డి చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. చిత్తశుద్ధి ఉంటే నియోజక వర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. డివిజన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి మాట్లాడుతూ, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన బీఆర్ఎస్ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శ లు చేసే అర్హత లేదన్నారు. పదేళ్ల తమ పాలనలో పేదలకు కనీసం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలే దని, కేవలం దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజా సమస్యలను ఆ పార్టీ పట్టించుకోలేదని విమర్శిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అజయ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి జలందర్ రెడ్డి, బోడుప్పల్ సర్కిల్ డివిజన్ అధ్యక్షులు బండి శ్రీరాములు, బొమ్మక్ కళ్యాణ్, పోగుల దిలీప్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతు కూలీల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కామ్రేడ్ జబ్బార్ అన్న మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**-- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. సత్యన్న**




**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 3 (వన్‌నేషన్):** ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన అఖిల భారత రైతు కూలీ సంఘం (AIKMS) నాయకుడు, ప్రజా ఉద్యమాల కోసం జీవితాంతం పనిచేసిన కామ్రేడ్ జబ్బార్ అన్న (75) అనారోగ్యంతో మృతి చెందడం తీవ్ర విషాదకరమని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. సత్యన్న అన్నారు. గురువారం ఎమ్మిగనూరులోని ఆయన నివాసానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జబ్బార్ అన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సత్యన్న మాట్లాడుతూ.. జబ్బార్ అన్న రైతు కూలీలు, పేదలు, అణగారిన వర్గాల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజల పక్షాన నిలబడి పోరాటాల్లో భాగస్వామిగా ఉన్న నిజమైన ప్రజా కార్యకర్త అని కొనియాడారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, రైతు కూలీల హక్కుల కోసం అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు.

ప్రజా ఉద్యమాలకు అండగా నిలిచిన జబ్బార్ అన్న మృతి AIKMSతో పాటు ప్రజాసంఘాలు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

కామ్రేడ్ జబ్బార్ అన్న మృతికి IFTU జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.బాబు,జిల్లా సహాయ కార్యదర్శి ఎం.మల్లికార్జున ,PYL జిల్లా నాయకులు ఎస్.మునెప్ప, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం (AIKMS) నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# 1000 రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**- 22 ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల వ్యతిరేకంగా మల్లికార్జున నగర్ గ్రౌండ్లో సమావేశం - హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**







**మల్కాజిగిరి, సెప్టెంబర్ 3 (వన్‌నేషన్):** 1000 రోజుల పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. 22a నిషేధిత జాబితాలో ఉన్న నివాసితులు, జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ కాలనీలో ఉన్న ఎండోమెంట్ భూముల నివాసితులు మల్లికార్జున నగర్ యుఎల్సి లో ఉన్న నివాసితులతో గురువారం మల్లికార్జున నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గ్రౌండ్లో గౌతమ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున నగర్ లో నివాసముంటున్న యు ఎల్ సి సమస్య పరిష్కారానికి 118 జీవో ప్రకారం త్వరలో పరిష్కారానికి చర్యలు చేపడతానని తెలిపారు. అలాగే జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ ఆలయ భూములలో నివాసముంటున్న నివాసితులకు త్వరలో విముక్తి కల్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. గౌతమ్ నగర్ లెవెల్ క్రాసింగ్ వద్ద త్వరలో ఆర్యుబి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. అలాగే మల్కాజిగిరి నియోజకవర్గం లో ఉన్న 22 నిషేధిత జాబితా ను తొలగించడానికి ఉన్నతాధికారులతో మాట్లాడి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కు కలిసి వినతిపత్రం సైతం సమర్పించామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎన్ బీ సి ఛైర్మెన్ నందికంటి శ్రీధర్,ఎక్స్ హుడా ఛైర్మెన్ వీరేశం యాదవ్, విజయప్రసాద్ రెడ్డి, వెంకటయ్య, గోపాలరెడ్డి, అచ్యుతరావు,వాసంశెట్టి శ్రీనివాస్, రాముయాదవ్, బైరు అనిల్,మాశెట్టి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ బోర్డు ఏర్పాటు ను వ్యతిరేకిస్తున్న వైసిపి



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 3 (వన్‌నేషన్):** వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ బోర్డును వ్యతిరేకిస్తూ మున్సిపల్ సిబ్బందిని బెదిరించి నానా దుర్భాషలాడుతూ బోర్డు పీకి వేసిన ఘటనపై టిడిపి దళిత నాయకులు నాయకంటి అంబేద్కర్,కదిరికోట షాలేము,అనిల్ కుమార్,శాంతిరాజు, సుధాకర్,నాగరాజు లు కలిసి ఎమ్మిగనూరు పట్టణ సీఐ కంబగిరి రాముడు కి ఫిర్యాదుతో కూడిన వినతి పత్రం గురువారం సమర్పించారు. అనంతరం దళిత తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో దళిత,గిరిజన వాడలకు హరిజనవాడ,మాదిగ పేట,మాల పేట,ఎస్సీ కాలనీ,ఎరుకల కాలనీ అని పేర్లు ఉన్న వాటిని మార్చి జాతి నాయకులు,దేశ నాయకుల పేర్లు ఉండేలా గవర్నమెంట్ ఆర్డర్ ను జారీ చేయడం జరిగిందని దానిని అనుసరిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వరరెడ్డి స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి ఎరుకల కాలనీ,న్యూ ఎస్సీ కాలనీ,పాత హరిజనవాడలుగా పిలవబడుతున్న వాటిని ఏకలవ్య నగర్, బాబు జగ్జీవన్ రామ్ కాలనీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలుగా పేర్లు మారుస్తూ మున్సిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి గారి సమక్షంలో ఆమోదం తెలిపారని వాటిని ఇకనుంచి మార్చిన పేర్ల కనుగుణంగా పిలవాలని ఆ కాలనీ పేర్లు అందరికీ తెలిసేలా ప్రభుత్వము బోర్డులను ఏర్పాటు చేయించిందని వారన్నారు.ప్రభుత్వ అనుమతులతో బోర్డులను పాతడానికి వచ్చిన మున్సిపల్ సిబ్బందిని ఎంబి చర్చి వెనుకగా ఉన్న పాత హరిజనవాడకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ బోర్డును పాతుతుండగా అదే కాలనీకి చెందిన వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కె.సునీల్ కుమార్ అక్కడికి వచ్చి ఇక్కడ బోర్డును ఎవరు ఏర్పాటు చేయమన్నారని నా అనుమతి లేనిదే ఏ పనులు చేయరాదని మున్సిపల్ సిబ్బందిని బెదిరించి నానా దుర్భాషలాడుతూ ఆ బోర్డును అక్కడి నుంచి తొలగించి ఆటోలో పెట్టి పంపడం జరిగిందన్నారు.అతను కూడా దళితుడైనప్పటికీ అగ్రకుల దురహంకార స్వభావంతో వ్యవహరించడం అనైతికమైన చర్యని వారన్నారు. వైసిపి ఇన్చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు దళితవాడలో ఓట్లు అడిగేందుకు వస్తే ప్రజలను ఏకం చేసి దళితవాడలోకి అడుగుపెట్టకుండా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు ఈ ఘటనపై తన వైఖరిని తెలియజేయకపోతే ప్రజలేతగిన బుద్ధి చెబుతారన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరియు బీవీ కుటుంబం మొదటి నుండి దళితుల పక్షాన నిలబడి అభివృద్ధికి అంకురార్పణ చేశారని అందుకు ఉదాహరణ దళితులకు లిఏడెకరాల స్మశాన వాటిక ఇవ్వడం చర్చికి కాంపౌండ్ కేటాయించడం 496 ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వడం డ్రైనేజీ,రోడ్లు వేయించడం అంబేద్కర్ భవనము నకు స్థలం కేటాయించడం ఇవన్నీ బి వి గారి కుటుంబం నుంచి దళితులకు చేసిన ఎన్నో ఉపయోగకరమైన పనుల్లో ఇవి కొన్ని మచ్చుతునకలు మాత్రమేనని వారన్నారు. వైసీపీ గాని మీరు గాని అభివృద్ధి చేయరు చేసేవాళ్లను చేయనీయకుండా అడ్డుకుంటే కచ్చితంగా ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారని వారన్నారు.